మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

● మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 6,ప్రభాతవార్త : మహిళలు పురుషుల కంటే ఏ అంశంలోనూ తక్కువ కాదని అన్ని రంగాల్లో సమానమేనని మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద అన్నారు. స్వశక్తితో మహిళలు రాణించాలని ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన గిరిజా మాతా ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భవనంలో జరిగిన మహిళా దినోత్సవం వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమం,అభివృద్ధికి ఎంతో కృషి జరుగుతున్నదని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. సమాజంలో మహిళలు,చిన్నారులపై వేధింపులు పెరిగిపోతున్నాయని, ఈ అంశంపై మన పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అసమానతలు లేని సమాజం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతి,గిరిజా మాతా ఉమెన్స్ క్లబ్ చైర్‌పర్సన్ పుణ్యవతి,అధ్యక్షురాలు సుప్రియ,కార్యదర్శి రితిక పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఉమెన్స్ క్లబ్ సభ్యులు

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి..

జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

వనపర్తి క్రైమ్,మార్చి 06 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారం చేయాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 15మంది ఫిర్యాదుదారులు వచ్చారు. ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని సంబందిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. భూఫిర్యాదులు5,భార్యాభర్తల ఫిర్యాదులు 4,పరస్పర ఫిర్యాదులు 6 స్వీకరించినట్లు ఎస్పీ తెలిపారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

రైతులను బజార్‌పాలు చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం..

తెల్కపల్లి,మార్చి 06 ప్రభాతవార్త : ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను మార్కెట్లో అమ్ముకోలేక ఎప్పుడు ధర వస్తుందో ఎప్పుడు అమ్ముకుంటామో తెలియక మార్కెట్ యార్డులో రోడ్డపై కాలయాపన చేస్తూ రైతులు పడిగాపులు కాస్తున్నారని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. సోమవారం అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు తీసుకువచ్చిన శనగల పంట పరిస్థితులను ప్రవీణ్‌కుమార్ పరిశీలించి రైతుల దీనావస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న కెసిఆర్ పంట ఉత్పత్తుల కొనుగోలు ఎందుకు జాప్యం చేస్తున్నారని అన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో రైతులు పప్పు, శనగల సాగు చేయడం జరిగిందని ఎకరాకు 12 క్వింటాళ్లు కొనుగోలు చేయడం దారుణమని అన్నారు. మిగతా ఆరు క్వింటాళ్ల శనగలు దళారుల పాలు చేసి రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి ఒకసారి అలంపూర్‌కు వస్తే ఇక్కడి రైతుల సమస్యలు తెలుస్తాయని ఆయన అన్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేకు గాని సంబంధిత మంత్రికిగాని ఈ సమస్యలు పట్టవా అని ఆయన ప్రశ్నించారు.

మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించొద్దు..

దరఖాస్తు చేసిన వారంలోపు సమస్యలు పరిష్కరించాలి

గద్వాల ప్రతినిధి,మార్చి 06 ప్రభాతవార్త : ప్రభుత్వ శాఖల పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని, దరఖాస్తు చేసిన వారంలోపు సమస్యలు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంత అధికారులు, తహసిల్దార్లకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ హాలులో ప్రజా ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి 118 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. వీటిలో 8 దరఖాస్తులు ఆసరా పెన్షన్ సమస్యలపై రాగా మిగతావి రేషన్, ఎక్సైజ్, భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు వారంలోపు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని, సమస్యలపై రెండు, మూడువారాల నుండి అవే దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తే తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు, ఏఓ యాదగిరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజావాణికి పెరుగుతున్న స్పందన...

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 06 ప్రభాతవార్త: ప్రజావాణిలో తహసీల్దార్ల వద్దకు వచ్చే ఫిర్యాదులను అక్కడే క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం ఉదయం నుంచి కలెక్టరేట్‌లో వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి కలెక్టర్ లాగిన్‌లో ఉన్న ధరణి ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణి ఫిర్యాదలో 40 శాతం వరకు ఇప్పటికే పరిష్కారమై సి.సి.ఎల్ఏ లో పెండింగ్‌లో ఉన్న వారు రావడంతో రద్దీ ఎక్కువగా మారిందన్నారు. జిల్లాలో దాదాపు 80 శాతం ధరణి సమస్యలు పరిష్కారమయ్యాయని, ఇక్కడ పరిష్కారమైన వాటిని పాసు పుస్తకం కొరకు సీసీఎల్ఏ లాగిన్‌కు పంపడం జరుగుతుందన్నారు. వివిధ కారణాల వల్ల సి.సి.ఎల్ఏలో కొంత ఆలస్యం జరుగుతుందని, ఇలాంటి వాటిని మండల స్థాయిలోనే సరిగ్గా పరిశీలించకుండా కలెక్టర్ దగ్గరకు పంపడమేమిటని తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని వల్ల ఫిర్యాదుదారులు సరైన సమాచారం లేక గందరగోళానికి గురవుతున్నారని, ఇలాంటివి పునరావృతమైతే సంబంధిత మండల తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజావాణిలో సాధారణ ఫిర్యాదలు 27, ధరణి ఫిర్యాదులు 152 వరకు వచ్చాయన్నారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఆర్డీఓ పీడీ నర్సింగరావు, సీపీఓ భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలి:జిల్లా ఎస్పి కె.సృజన

గద్వాల ప్రతినిధి,మార్చి 06 ప్రభాతవార్త : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో పని చేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె. సృజన అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులకు అన్నం పెట్టకుండా వారిని పోలీస్ స్టేషన్‌ల వరకు పంపడం వంటి సంఘటనలు జరగడంపై విచారం వ్యక్తం చేశారు. అందుకు కారకులైన కుమారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదుదారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకోవలసిందిగా వారికి సూచించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ వారిక చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో భూవివాదాలకు సంబంధించి 3 ఫిర్యాదులు, ఇతరులు దాడి చేశారని 3, తల్లిదండ్రులు అయిన తమకు కుమారులు అన్నం పెట్టడం లేదని 1 ఫిర్యాదు, ఇతర అంశాలకు సంబంధించి ఒక ఫిర్యాదు అందినట్లు తెలిపారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

మోజర్ల,మద్దిగట్లలో..
గంజాయి మత్తు..!

హుక్కాలో కలిపుకొని గంజాయిని సేవిస్తున్న కొందరు విద్యార్థులు..?
తరుచుగా విద్యార్థుల గొడవలు
పోలీస్‌స్టేషన్ మెట్లెక్కిన పంచాయితీ..
పోలీసులు చర్యలు తీసుకోపోతే ప్రమాదంలో పడనున్న విద్యార్థులు..!

పెద్దమందడి,మార్చి 06 ప్రభాతవార్త: మండల పరిధిలోని మోజర్ల, మద్దిగట్లలో గంజాయి బ్యాచ్ ఆగడాలు రోజురోజుకు శృతిమించుతున్నాయి. ఆయా గ్రామాల్లోని కొందరు యువకులు హుక్కాలో గంజాయి కలుపుకొని పొగ సేవిస్తున్న ఫోటోలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. రెండు గ్రామాల్లోని కొందరు యువకులతో పాటు పాఠశాల విద్యార్థులు కూడా గంజాయి సేవిస్తున్నట్లు తెలుస్తుంది. గత వారం రోజుల నుండి పెద్దఎత్తున గంజాయి సేవిస్తున్నట్లు వచ్చిన ఫోటోలు విద్యార్థులు, యువకుల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. హుక్కాలో

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలు

గంజాయిని కలుపుకొని పొగను పీల్చి వదులుతున్నట్లుగా సోషల్‌మీడియాలో ఉన్న ఫోటోలు గ్రామంలోని పెద్దలను కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఇలాగే శృతిమించి గంజాయి విస్తరిస్తే యువత, విద్యార్థుల పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం అవుతుంది.పాఠశాలల్లో చదివే నలుగురు, ఐదుగురు మంది విద్యార్థులు ఒక గ్రూపుగా ఏర్పడి మధ్యహ్నం, సాయంకాలం సమయంలో అడవిలోకి వెళ్లి హుక్కా సేవిస్తున్నట్లు తెలుస్తుంది. పాఠశాల వెనకభాగంలో కూడా రాత్రి సమయంలో హుక్కా పొగలు కనిపిస్తున్నాయని కొందరు గ్రామస్తులు తెలిపారు. హుక్కా సేవించిన విద్యార్థులు ఇటీవల గొడవ పడడంతో పంచాయితీ పోలీస్ స్టేషన్ దాకా వెళ్లినట్లు తెలిసింది. పోలీసులు గట్టి నిఘా ఉంచి గంజాయి సంఘటనకు సంబందించిన వివరాల కూపీ లాగి గంజాయి ఎక్కడినుండి సరఫరా అవుతుంది.? ఎవరు సరఫరా చేస్తున్నారు.? గంజాయి సేవిస్తున్నది ఎవరు అనే కోణంలో లోతుగా విచారణ చేస్తే తప్ప రెండు గ్రామాల్లో గంజాయికి చెక్ పడే అవకాశం ఉంది. గ్రామంలో గంజాయి పై ఎవరికి ఎలాంటి సమాచారం వచ్చిన పోలీసులకు చేరవేసే విధంగా ఐక్యత ఏర్పడితే తప్ప యువత తప్పుదారి పట్టే అవకాశాన్ని కట్టడి చేసేందుకు వీలుంటుంది. పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మత్తు, గంజాయి వల్ల జరిగే నష్టాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ..

కౌలు రైతులకు రూ.12 వేల పంట పెట్టుబడి సాయం ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

ఇటిక్యాల,మార్చి 06 ప్రభాతవార్త : పట్టా భూమి కలిగిన ప్రతి రైతుకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ కౌలు రైతులకు ఏడాదికి 12 వేల రూపాయల పంట పెట్టుబడి సాయం ఇంటిస్థలం ఉన్న వారికి ఇందిరమ్మ పథకం కింద రూ. 5 లక్షలు ఇందిరమ్మ ఇంటి సాయం అలాగే మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్లు పంపణీ, అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకుంటుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంతప్‌కుమార్ ప్రజలను కోరారు. సోమవారం మండల పరిధిలోని హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వేముల, బట్లదిన్నె గ్రామాలలో ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వేముల గ్రామంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చి హామీని ఏ

హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో వృద్ధురాలిని పలకరిస్తున్న సంపత్‌కుమార్

హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

ఒక్కరు నెరవేర్చలేదని దళితులకు 3 ఎకరాల భూ పంపిణీ, లక్ష రూపాయల రుణ మాఫీ, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్న కెసిఆర్ హామీ ఇలా అనేక రకాల హామీలు ఏ ఒక్కటి తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చలేదని బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియంతృత్వ కెసిఆర్ అవినీతి పాలన అంత మొందించేందుకు సమయం దగ్గరలో ఉందని తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అప్పుడే అన్ని వర్గాలకు సమన్యాయం, సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. ఆయనకు గ్రామాలలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో రుక్మానందరెడ్డి, అలంపూర్ తా లూకా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎర్రవ ల్లి సర్పంచ్ రవి, ప్రభాకర్, సంపత్ ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్చి 4 నుండి 8 వరకు జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు

నారాయణపేట ప్రతినిధి,మార్చి 06 ప్రభాతవార్త : జిల్లాలో ఈనెల 4 నుండి 9వ తేదీ వరకు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయసేవ విజ్ఞాన సదస్సు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జకియ సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్‌గౌడ్,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నందునామాజీ, ఆర్డీఓ రామచంద్ర, వరంగల్ రాధ, లేబర్ ఆఫీసర్, రిసోర్స్ పర్సన్ రాజుకుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయిలు ముఖ్యంగా శారీరక, మానసిక,ఆర్థిక, లైంగిక ఒత్తిడిలకు ఇబ్బందులకు గురవుతున్నా వారు ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి ఉన్న వారు సఒ కేంద్రాన్ని సంప్రదించి తగిన న్యాయం పొందవచ్చని తెలిపారు. 18సంవత్సరాల్లోఉన్న పిల్లలకు వివాహాలు చేయరాదని, అమ్మాయికి 18 సంవత్సరాలు,అబ్బాయిలకు 21 సంవత్సరాలు వచ్చిన తర్వాతే పెళ్లి చేయాలన్నారు. చిన్నపిల్లలను పనిలో పెట్టుకోరాదనని అన్నారు.వీటన్నింటిపై అవగాహన కల్గి ఉండాలన్నారు. కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ ఆఫ్రియ, మహిళా సంఘం సభ్యులు,ఆశ వర్కర్లు, మెప్మ ప్యారా లీగల్ వాలంటీర్స్, ఇతర మహిళలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి

సదస్సుకు హాజరైన మహిళలు

హోలీ రంగుల కేళీ..!

- నేడు రంగుల పండుగ
- చిన్నాపెద్దలు సంబురంగా జరుపుకొనే వేడుక
- ఉత్సాహంగా కాముని దహనం
- ఆనందంగా జరుపుకోవాలి:ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 6,ప్రభాతవార్త : హోలీ అంటే అందరూ కలిసి ఆనందంగా జరుపుకొనే వేడుక. తెలుగు నెల్లో చివరిది ఫాల్గుణ మాసం. హోలీ పర్వదినం ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమిరోజు హోలీపండుగ జరుపుకుంటారు.చతుర్దశిరోజు కాముని దహనం జరిపి మరుసటి రోజు హోలీ పండుగ జరుపుకొంటారు.

దీని వెనుక ఎన్నో కథలు ఉన్నా అవ న్ని చెప్పేవి చెడుపై మంచి విజయం సాధిస్తుందన్నది ఒక్కటే. భార తదేశంలోనే కాకుండా నేపాల్,బంగ్లాదేశ్ కూడా పండుగ చేసుకుంటారు. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్థం.

వసంత రుతువు రాకతో ప్రకృతిలో ఎంతో మార్పు వస్తుంది. చెట్లు కొత్త చిగుళ్లను తొడుక్కుంటాయి. కోకిలలు కూస్తాయి. కొత్త కొత్త పూలు కనువిందు చేస్తాయి. ఆ సమయంలో జరుపుకొనే రంగుల పండుగే ఇది. ఆడామగ, చిన్న పెద్ద తేడా లేకుండా వయోభేదం లేకుండా జరుపుకొనే పండుగ. కామ దహనం తర్వాత ఆ బూడిదను పొలాల్లో కలుపుకొంటే పంటలు బాగా పండుతాయని రైతుల నమ్మకం. ఇప్పటికీ తెలంగాణలో కామదహనం రోజు ఇంటింటికీ ఒక పిడక లేదా ఇంట్లోని పాత కట్టెలు చెక్క వస్తువులను ఒక చోట చేర్చి కామదహనం చేస్తారు. కామదహనం వేల వాటి చుట్టూ తిరుగుతూ డప్పులు కొడుతూ పాటలు పాడుతారు. తర్వాత కాలని పిడక బూడిదను తెచ్చుకొని రైతులు కొత్త విత్తనాల్లో కలుపుతారు.

పురాణాలు ఏం చెబుతున్నాయంటే..

హిరణ్య కశ్యపుని సోదరి హోలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమవుతుంది. ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకొని హోలీ పండుగ జరుపుకొంటారు.

శాస్త్రీయ కారణాలు.. వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వేడికి మారుతుంది. దీనివల్ల వైరల్ జ్వరం,జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయి. కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వల్ల వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందనే వాదన ఉన్నది. కుంకుమ, పసుపు బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను తయారు చేస్తారు.

మరి నేడు.. హోలీ అంటే దాని అర్థం మార్చేస్తున్నారు నవతరం. రసాయనాలతో కూడిన రంగులు వాడుతూ అనారోగ్యం పాలవుతున్నారు. చాలా చోట్ల గుడ్లు, టమాటలు కొట్టుకుంటున్నారు. దీంతో పిల్లలు పెద్దలు చాలా చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. రసాయనాలతో కలగలిపిన రంగులు కండ్లలో పడడం వల్ల చాలా వరకు కంటి సమస్యలు ఏర్పడుతున్నాయి. కావునా సహజమైన రంగులు వాడాలని వైద్యులు సూచిస్తున్నారు. హోలీ సందర్భంగా పట్టణమంతా రంగుల దుకాణాలు వెలిశాయి.

ఆనందంగా జరుపుకోవాలి: ఎస్పీ నరసింహ

హోలీతో పండుగ ఆనందంగా జరుపుకోవాలి. కామదహనం తర్వాత మరుసటి రోజు హోలీ పండుగ జరుపుకునేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మద్యం సేవించ రాదు. స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలి. రంగులు కళ్లల్లో పడకుండా చూసుకోవాలి. జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు.

శిక్షణా కేంద్రంలో తగు ఏర్పాట్లు చేయాలి

- ట్రైనింగ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలి
- జడ్చర్లలోని డీటీసీని సందర్శించిన ఐజీపీ షానవాజ్ ఖాసిం

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 6,ప్రభాతవార్త : రానున్న మూడు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలోని వివిధ పోస్టులను భర్తీ చేయనున్న నేపథ్యంలో శిక్షణా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని మల్టీజోనల్ -2 ఐజీపీ షానవాజ్ ఖాసిం తెలిపారు. రాష్ట్రంలోని శిక్షణా కేంద్రాల్లో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు సోమవారం జడ్చర్ల మండల కేంద్రం సమీపంలోని జిల్లా శిక్షణా కేంద్రం (డీటీసీ)ని ఆయన తనిఖీ చేశారు. కొత్త సిబ్బంది శిక్షణ నిమిత్తం తగిన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహతో సహా డీఎస్పీలు, ఎస్సైలు, ఇతర సిబ్బందితో సమావేశమయ్యారు. క్రైం,లా అండ్ ఆర్డర్,రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు, ఫిర్యాదుల పరిష్కారం,కేసుల నమోదు,విచారణ తదితర అంశాలై ఆరా తీశారు. సిబ్బందికి నిత్యం వ్యాయామం, వీక్లి పరేడ్, సిబ్బంది సంక్షేమంపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఐజీపీ వెంట జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్, ఎస్పీ నరసింహ, అదనపు ఎస్పీ రాములు, పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

డీటీసీని సందర్శిస్తున్న ఐజీపీ, డీఐజీ, ఎస్పీ

పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ మంచిపేరు సంపాదించాలి

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలి
సైబర్ నేరాలు, సిసి కెమెరాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు

మక్తల్,మార్చి 06 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు సోమవారం ఉదయం కృష్ణ మాగనూరు పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహస్తున్న విధులను, పెండింగ్ కేసుల వివరాలను ఎస్పైలు ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ప్రతిరోజు పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో మంచి క్రమశిక్షణ కలిగి ఉండి సమయపాలన పాటించాలని తెలిపారు. ఆన్‌లైన్‌ను వినియోగించే విధానంపై అందరికి అవగాహన ఉండాలని, టీఎస్ కాప్స్ ఆన్‌లైన్‌లో కేసుల వివరాలు నమోదు చేయడం మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రోకార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి ప్రతి పెండింగ్ కేసును త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలుపుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని, గ్రామాలలో సిసి కెమెరాలు, సైబర్ నేరాలపై, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సిఐ సీతయ్య, కృష్ణ, ఎస్సై విజయభాస్కర్, మాగనూరు ఎస్సై నరెందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

పేదలను దోచుకుంటున్న బీజేపీ ప్రభుత్వం..

అమరచింత,మార్చి 06 ప్రభాతవార్త: బీజేపీ ప్రభుత్వం పేదలపై భారం మోపి, దేశ సంపద సంపన్నులకు కట్టబెడుతోందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ విమర్శించారు. సోమవారం అమరచింత మండలం కొంకలోనిపల్లి గ్రామంలో గ్యాస్ ధరల పెంపు పై మహిళలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కేంద్రం పెట్రోల్, డీజీల్ ధరలను పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పేదలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పుడు గ్యాస్ ధరలు రూ.50 పెంచడం దారుణమని అన్నారు. పెంచిన గ్యాస్ దరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో సిలిండర్ ధర రూ.410 ఉండేదని బీజేపీ 9ఏళ్ల పాలనలో 1210కి పెరిగిందని అన్నారు. బీజేపీ 735 పెంచినట్లు అయిందని అన్నారు. ఉజ్వల పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని వారు రూ.900పెట్టి గ్యాస్ కొనలేక కట్టెల పొయ్యి ఆశ్రయిస్తున్నారని విమర్శించారు. పేదలకు ఉచితాలు ఇవ్వొద్దని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు రూ.12లక్షల కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు. బీజేపీని గద్దెదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు జి.మల్లేష్, మహిళా సమాఖ్య నాయకులు మాజీ వార్డు సభ్యురాలు వరలక్ష్మీ, సుజాత, మహేశ్వరమ్మ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు..

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ సర్పంచ్ , గ్రామ ప్రజలు

కెటిదొడ్డి, మార్చి 06 ప్రభాతవార్త : మండల పరిధిలోని పాగుంట గ్రామంలో అంతర్గత డ్రైనేజీ నిర్మాణానికి రూ. 2 లక్షల నిధులను కేటాయిస్తానని జడ్పీటిసి రాజశేఖర్ తెలిపారు. సోమవారం పాగుంట గ్రామంలో పర్యటించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధి నిధుల నుంచి చేపట్టిన సిసి రోడ్లను పరిశీలించారు. అలాగే గ్రామస్తులు అంతర్గత డ్రైనేజీ అవసరం ఉందని విన్నవించడంతో జడ్పీటిసి నిధుల నుంచి రూ. 2 లక్షలు వెంటనే మంజూరు చేశారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మండలంలో కూడా ఎమ్మెల్యే సహకారంతో అన్ని గ్రామాలు మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డిపై ఎస్పీకి ఫిర్యాదు..

వనపర్తి టౌన్,మార్చి 06 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం మనిగిళ్ల గ్రామానికి చెందిన శివ కుమార్ ను కొట్టిన కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డిపై, పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. శివకుమార్ యాదవ్ ఒక గ్రూపులో వచ్చిన మెసేజ్ ను ఇంకొక గ్రూపులో షేర్ చేయడం వల్ల వచ్చిన ఇబ్బందులతో గ్రామంలో ఒక వ్యక్తి అత్యుత్సాహంతో తమ వర్గ పోరును పెంచడానికి ఫిర్యాదు చేసి శివ యాదవ్‌ను కొట్టించాడని తెలిపారు. ఫిర్యాదును పరిశీలన చేయకుండా డైరెక్ట్‌గా అరెస్టు చేసి కొట్టడం అనైతిక చర్య అని తెలిపారు. చట్టం తమ చేతుల్లోకి తీసుకొని చేసిన ఈ చర్యలను ఖండిస్తూ వీటికి పాల్పడి న వ్యక్తిపై సీఐ శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలపి ఎస్పీ రక్షిత కె.మూర్తి కి వినతిపత్రం అందజేసినట్లు సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకటేష్, జానంపే ట రాములు, రాజనగరం రాజేష్, చెన్నకేశవులు, వైఎస్ఆర్‌టీపీ సతీష్, బాధిత శివ అన్న రాములు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో 10జిపిఎ
సాధించిన విద్యార్థులకు పారితోషికం...

మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, మార్చి 06 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు సమకూర్చిన పరీక్ష ఫ్యాడ్లను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కమిషనర్ ఆశ్రిత్‌కుమార్‌లు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష ఫలితాలోల 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు దివంగత ఎడ్మ కిష్టారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నుంచి ప్రతి సంవత్సరం రూ.10వేల పారితోషికం అందిస్తానని హామీ ఇచ్చారు. 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ముగిసే వరకు ఒక్కరు కూడా సెల్‌ఫోన్లు కానీ, టీవీలు చూడకుండా వాటికి దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠాలు బోధించే ఉపాధ్యాయులు మంచి ర్యాంకులు సాధించి వచ్చిన వారని, వారితో ఏ సమస్య ఉన్న చెపుకొని పరిష్కారం చేసుకోవాలన్నారు. గతంలో రెసిడెన్షియల్ పాఠశాలలు ఒకటి, రెండు ఉండేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మండలానికి పాఠశాలలు ఏర్పాటు చేశారని, మన ఊరు - మన బడి పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల స్థితి గతులు మారుతాయన్నారు. కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు సూరి, భీమయ్య తదితరులు ఉన్నారు.

యువకులు లక్ష్య సాధనలో విజయం సాధించాలి...

వాలీబాల్ కిట్ అందజేత...

ఊర్కొండ, మార్చి 06 ప్రభాత వార్త: యువకులు లక్ష్య సాధనలో విజయం సాధించాలని మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి కోరారు. సోమవారం జగబోయిన్‌పల్లి గ్రామ యువకులు ధ్యాప నికిల్‌రెడ్డిని కలిసి వాలీబాల్ కిట్ అందించాలని కోరడంతో స్పందించిన ఆయన యువకులకు కిట్‌ను అందించారు. ఈ సందర్భంగా డీఎన్ఆర్ మాట్లాడుతూ యువకులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, లక్ష్యం ఏర్పరచుకొని వాటి సాధనలో ఎన్ని ఆటంకాలు ఎదురైన మనోధైర్యంతో ఉంటూ గమ్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువజన విభాగం మండల అధ్యక్షులు కంఠం విజయుడు, జకినాలపల్లి చంద్రయ్య, జగబోయిన్‌పల్లి యువకులు బచ్చలకూర మల్లన్న, లక్ష్మణ్, భగవంత్, విజయేందర్, దీపక్, శివ, రాఘవేందర్, శివ, విజయ్, బాలు, జాన్, రామచంద్రయ్య, శేఖర్, శ్రీను, రాజు, గణేష్ ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

కల్వకుర్తి, మార్చి 06 ప్రభాతవార్త:క్లాస్‌మెట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూపల్లిలో విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని క్లాస్‌మెట్ క్లబ్ డివిజన్ అధ్యక్షులు బాదం రాఘవేందర్, మాజీ అధ్యక్షులు శోభన్‌బాబుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా మంచిగా చదివి రాణించి ఉన్నతంగా రాణించాలన్నారు. 10వ తరగతే విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కల్వ ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

వనపర్తి టౌన్,మార్చి 06 ప్రభాతవార్త: బీజేపీ ప్రభుత్వం పేదల పట్ల నడ్డి విరిచే విధంగా వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ సోమవారం రాజనగరం, వడ్డెగేరి లో వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వరాచారి మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే కేంనరద బీజేపీ ప్రభుత్వ, కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ భారీ ర్యాలీకి రైతులు, రైతు కూలీలు, కార్మికులు పెద్దఎత్తున పాలొకగని విజయవంతం చేయాలని కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. రైతులకు నష్టం కలిగించే విధంగా మూడు వ్యవసాయ చట్టాలను తీసుకురావాలనే ప్రయత్నం చేసిన కేంద్ర ప్రభుత్వం రైతులు సుమారు 14నెలలపాటు పోరాడి రైతు వ్యతిరేక నల్లచట్టాలను వెనక్కి తీసుకునే వరకు తగ్గేదెలేదని డిల్లీలో సుమారు 670మంది రైతులు వర్షానాకి నానుతూ, చలిలో ఉంటూ త్రాగడానికి నీరు దొరకక ఎన్నో అవస్థలు పడుతూ భీష్మించి కూర్చుంటే అప్పుడు నరేంద్రమోదీ మూడు రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకుంటామని వెల్లడించి నేటి వరకు చట్టంలో అమలుపరచలేదని అన్నారు. అదే విధంగా కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను కార్మికులకు నష్టం కలిగించే విధంగా తీసుకురావడం జరిగిందని దాన్ని వెనక్కి తీసుకోవాలని అదే విధంగా ఉపాధి హామీ పథకంఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో ఉపాధి హామీకి నిధులు తగ్గించి వ్యవహరిస్తున్న చూస్తుంటే పెద్ద పెద్ద సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ పెట్టబడిదారులకు చెప్తున్న తీరును చూస్తుంటే కాకులను కొట్టి గద్దలకు వేసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రే.450 ఉన్న సిలిండర్ ధర నేడు రూ.1150 చేరుకున్నదని గతంలో బ్యారేలు క్రూడాయిలు ధర రూ.140 ఉన్నప్పుడు రూ.68 ఉన్న పెట్రోల్ ధరలు నేడు రూ.111 కు చేరుకున్నదని అన్నారు. నిత్యవసర సరుకుల ధరల రేట్లు విపరీతంగా పెరిగినందున సామాన్య ప్రజలు కొనే స్థితిలో లేనందున పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యాదగిరి. మహేష్, గణేష్, మధు, సాలమ్మ, చిట్టెమ్మ, లలిత, వెంకటేశ్వరమ్మ, భాగ్యమ్మ. నాగమ్మ, లక్ష్మమ్మ, చిన్నమ్మ తదితరులు ఉన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

పాఠశాల విద్యార్థులు విద్యాసామాగ్రి పంపిణీ..

భీమన్న వివేక్ బుక్ వరల్డ్ ప్రాప్రైటర్

గద్వాల ప్రతినిధి,మార్చి 06 ప్రభాతవార్త : గట్టు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన వివేక్ బుక్ వరల్డ్ ప్రొప్రైటర్ భీమన్న తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ. 30 వేల విలువ చేసే విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నాడు. ఈ సంవత్సరం గట్టు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. భీమన్న మాట్లాడుతూ ఆనాడు గురజాడ అప్పారావు దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనషులు సొంత లాభం కొంత మానుకుని పొరుగు వారికి సహాయపడవోయ్ అన్న సూక్తులను ఆదర్శంగా తీసుకుని నా షాపు ద్వారా వచ్చిన లాభంలో ప్రతి సంవత్సరం నిరుపేద ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేస్తున్నామన్నారు. 2013 నుండి విద్యా సామాగ్రిని పంపిణీ చేస్తున్నానన్నారు. సంపాదించిన ఆస్తిలో కొంతమేరకు ప్రతిఒక్కరు సమాజ హితంకోసం ఖర్చు పెట్టాలన్నారు. ఆడపిల్ల పుడితే చాలామంది బాధపడతారు. కానీ అదే ఆడపిల్ల పుట్టినరోజును వేడుకగా చేసుకుని భీమన్న ప్రతి సంవత్సరం విద్యా సామాగ్రిని పంపిణీ చేయండి చాలా గొప్ప విషయమన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10/10 పాయింట్స్ సాధించిన వారికి రూ. 10 వేలు ఇస్తానని ఈ సందర్భంగా నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మినారాయణ ప్రకటించారు. కార్యక్రమంలో వివేక్ బుక్ వరల్డ్ ప్రొప్రైటర్ భీమన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు శివశంకర్, పరశురామ్ నర్సింహులుగౌడ్, నర్సింహులు, ఆశభీ, రాజుసాగర్, గణేష్, రాఘవేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పాఠశాలకు సామాగ్రి అందజేస్తున్న దృశ్యం

పెండింగ్ జీతాలు చెల్లించాలి :సిఐటియు డిమాండ్..

గండీడ్,మార్చి06 ప్రభాతవార్త:తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం కలెక్టరేట్‌లో ప్రజావాణి సందర్భంగా జిల్లా భూసేకరణ ప్రత్యేక కలెక్టర్ పద్మశ్రీకి,డిపిఒ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, కరివెన వెంకటయ్య, కందూర్ వెంకటయ్య, వెల్కిచర్ల నరసింహులు, జాంగీర్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ గత నాలుగైదు నెలలుగా అనేక గ్రామ పంచాయతీలో జిల్లా వ్యాప్తంగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, చాలీ చాలని వేతనాలతో 8500లతో కాలం గడుపుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది ఇబ్బంది పెడుతూ జీతాలు పెండింగ్‌లో ఉండడం వల్ల అప్పులు చేసి సంసారాలు గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనంటున్నారని, ప్రభుత్వం తక్షణమే గ్రామ పంచాయతీలకు గ్రాంట్స్ విడుదల చేసి బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని అధికారులకు తెలిపారు. జీతాలు రాకపోవడంతో సోమవారం గండీడ్ మండలంలో కార్మికులు స్పాంటేనియస్‌గా ఆందోళన నిర్వహించారని వారు తెలిపారు. జీతాలు ఇవ్వని అధికారులు, ప్రజా ప్రతినిధులు పనులు చేయాలని ఒత్తిడి చేసే అధికారం ఎవరిచ్చారని వారు ప్రశ్నించారు. తక్షణమే వివిధ గ్రామాలలో, మండలాల్లా బకాయి ఉన్న జీతాలను చెల్లించాలని కురుమూర్తి డిమాండ్ చేశారు. లేనిఎడల జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఆయన అధికారులను, పాలకులను హెచ్చరించారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

25ఏళ్ళకు పూర్వవిద్యార్థుల అపూర్వకలయిక..

-చాలారోజుల తరువాత కలుసుకొన్న పూర్వవిద్యార్థులు

దేవరకద్ర,మార్చి06 ప్రభాతవార్త:25 ఏళ్ళ స్నేహబంధం ఒక్కటైంది..వారంతా ఎక్కడో జీవిత గమనంలో ప్రయాణిస్తున్నారు..ఒక్కసారిగా తమ మిత్రులను కలుసుకోవాలని నిర్ణయించుకొన్నారు. ఇంకేముంది ఔత్సాహికులైన మిత్రులు పూర్వవిద్యార్థుల సోమవారం అపూర్వ సమ్మేళనం ఏర్పాటుచేశారు.సృష్టిలో ఎప్పటికి తరగనిది స్నేహబంధమని నిరూపించారు. దేవరకద్ర ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 1997-98 ఏడాది పదవతరగతి చదువుకొన్న పూర్వవిద్యార్థులు ఈ అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. సిల్వర్‌జూబ్లి కార్యక్రమాన్ని సంతోషంగా ఏర్పాటు చేసుకొన్నారు. దాదాపు 120 మంది పూర్వవిద్యార్థులు ఈ సమ్మేళనంలో భాగస్వామ్యం అయ్యారు. మహబూబ్‌నగర్ లోని ఆలీస్‌మార్ట్‌ఫంక్షన్‌హాల్లో ఈ అపూర్వ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరేసుకొన్నారు. చిలిపి చేష్టలను గుర్తుచేసుకొన్నారు. తమ ప్రసంగాల్లో భావోద్వేగాలు చెందారు.సంతోషంతో ఆలింగనాలు చేసుకొని తన్మయం చెందారు. రోజంతా ఆనందడోలికల్లో మునిగితేలారు.తమ నుండి దూరమై తనువుచాలించిన స్నేహితులను జ్ఞాపకం చేసుకొని ఘననివాళులు అర్పించారు. ఇప్పటివరకు కష్టసుఖాలలో ఒకరినొకరు తోడున్నామని,జీవిత చరమాంకం వరకు కూడ ఇలాగే కలసిమెలసి ఉందామని ప్రతినబూనారు. ఒకరుమరొకరికి మనోధైర్యాన్ని ఇచ్చుకొన్నారు. అపూర్వ సమ్మేళనం కార్యక్రమం అనంతం బరువెక్కిన హృదయాలతో స్నేహితులంతా ఎవరిగ్రామాలకవారు వెళ్ళిపోయారు.

అపూర్వసమ్మెళనంలో పూర్వవిద్యార్థులు

వ్యవసాయ రైతులకు, కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం అమలు చేయాలి...

అమరచింత,మార్చి06 ప్రభాతవార్త:వ్యవసాయ కార్మికులకు గిట్టుబాటు ధర అసంఘటిత రంగంల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకటరాములు డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని మత్స్యకార్మిక సంఘం భవనంలో సీఐటీయు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం సంయుక్తంగా నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పడం కుట్ర జరుగుతుందని, అలాగే కార్మికులకు నష్టం కలిగే 4లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఉపాధిహామీ పనులను మున్సిపల్ కేంద్రంలో అమలు చేసి రూ.200రోజుల పనిదినాలు కల్పించాలని, ఖాళీ స్థలం ఉన్న పేదలకు రూ.5లక్షలు ఇవ్వాలని, రేషన్ షాప్ లకు పంపిణీ చేస్తున్న బియ్యంతో పాటు 14రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని, కేంద్రం పెంచిన పెట్రోల్, డీజీల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న ఢిల్లీలో మహాధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు కార్మికులు, రైతులు భారీగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యనరకమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్టఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.వెంకటేష్, ఎస్.అజయ్, ఆర్.ఎన్.రమేష్, ఎ.బుచ్చన్న, మోహన్, శంకర్, విజయ్, రాజు, కాకిశ్రీను, అనంతమ్మ హరికృష్ణ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న నాయకులు

ఆడవాళ్లు లేకుంటే ఈ సృష్టే లేదు...

బీఆర్ఎస్వీ నాయకులు కార్వంగ ఆనంద్‌గౌడ్

ఊర్కొండ, మార్చి 06 ప్రభాతవార్త:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊర్కొండ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాళ్లను బీఆర్ఎస్వీ నాయకులు కార్వంగ ఆనంద్‌గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించి వారిచేత కేక్ కట్ చేయించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు లేకుంటే ఈ సృష్టే లేదని, ఆడవాళ్లను అవమానపర్చకుండా తల్లిలాగా, సోదరిలాగా భావించి మెలుగాల న్నారు. ఆడవాళ్లు ఇంటికి మహాలక్ష్మి లాంటి వాళ్లు అని అన్నారు. ఆడవాళ్ల మీద దాడులు చేయడం, హత్యలు చేయడం మాను కోకపోతే చివరికి మహిళలను మ్యూజియంలో చూసే పరిస్థితి ఉంటుందన్నారు.

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు..

రూ.6273 ధర పలికిన కింటాల్ ఆముదాలు

దేవరకద్ర,మార్చి 06 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 14 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.6273 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6239 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

పశువుల గడ్డి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి

పశువుల వైద్యాధికారి శ్యామ్...

వీపనగండ్ల,మార్చి 06 ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలో పశు వైద్యశాలలో పశువులకు సంబందించిన గడ్డి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని దీన్ని రైతులందరు తీసుకోని సద్వినియోగం చేసుకోవాలని పశువుల వైద్యాధికారి శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్ఎ 898 రకం పశుగడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా పశువులకు ఎలాంటి రోగాలు సంభవించిన వెంటనే సకాలంలో పశువుల దావఖానాకు తీసుకురావాలని ఆయన పశురైతులను కోరారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఊర్కొండ, మార్చి 06 ప్రభాతవార్త:ఊర్కొండ మండలం జకినాల పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన గావించారు. ఈ సందర్భంగా పాఠశాల గదుల్లో తమ తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించారు. హెచ్ఎంగా ప్రవళిక, ఎంఈఓగా శివకుమార్‌తో పాటు మరో 10 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి, ఉపాధ్యాయులు కిషన్‌రెడ్డిలు మాట్లాడారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎమ్‌సీ చైర్మన్ పి.నర్సింహ్మా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు కంటి వెలుగు కార్యక్రమం

కల్వకుర్తి, మార్చి 06 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణంలోని 17వ వార్డులోని యూపీఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దగ్గర చూపు, దూరపు చూపు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను మరియు కంటి అద్దాలను అందిస్తున్నారని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అంధత్వం నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, పీఎఈసెస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం,కౌన్సిలర్ ఏజాస్, నాయకులు సుధాకర్, రషీద్, వైద్యులు, తదితరులు ఉన్నారు.

కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు కమీషన్లకే పరిమితమయ్యారు..

అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

వనపర్తి టౌన్,మార్చి 06 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలో కమీషన్లకే కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు పరిమితమయ్యారని అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు వెడల్పు పేరుతో కొందరు అధికారులు కొందరు ప్రజా ప్రతినిధులు ప్రజలను దోచుకుంటున్నారని, ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంటనే రోడ్డు పరిశీలనకు వచ్చి అధికారులు, ప్రజాప్రతినిధులు ఆడుతున్న నాటకాలను, ప్రజలను దోచుకుంటున్న వ్యవహారాలకు చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలు పడుతున్న బాధలను తొలగించాలని కోరారు. లేనియెడల వనపర్తిలో అచలపక్ష ఐక్యవేదిక తరుపున రిలే దీక్షలు చేపడతామని, వనపర్తి బంద్ కూడా చేపడతామని పేర్కొన్నారు. ప్రజా సంఘర్షణ దీక్ష గత సంవత్సరం సక్సెస్ అయిందని ఇప్పుడే అదే ప్రజా సంఘర్షణ 2దీక్షను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్ తో పాటు అచలపక్ష ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, వైఎస్సార్ టీపీ సతీష్, రాజనగరం రాజేష్, చెన్నకేశవులు, బలమూరి రామ్మూర్తి, పూరి సురేష్ శెట్టి, సీపీఐ కార్యదర్శి రమేష్, బాలు, రవి, మురళి, తిరుపతయ్య, కాలనీవాసెలె పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు సతీష

అద్భుతమైన శిల్పకలకు నిలయం..

శ్రీరంగనాయక స్వామి దేవాలయం

అద్భుతమైన శిల్పకలతో ప్రధాన ఆలయ గోపురం

- ఆలయం ప్రాంగణంలో సినిమాలు, సీరియల్స్, షార్ట్ ఫిలిమ్స్ కూడా చిత్రీకరణ
- నిత్యం పర్యాటకులతో కళకళ..
- తమిళనాడులోని శ్రీరంగ దేవాలయాన్ని పోలి ఉంటుంది
- తెలంగాణ పురాతన దేవాలయాల్లో శ్రీరంగనాయక స్వామి దేవాలయం ఒక్కటి
- రత్న పుష్కరిని సరస్సుకట్టపై ఆలయ నిర్మాణం
- నేడు శ్రీరంగనాయక స్వామి రథోత్సవం



ద్వీపకల్పంల కనువిందు చేస్తున్న రంగసముద్రం ఒడ్డున ఉన్న రంగనాథస్వామి ఆలయం

శ్రీరంగాపురం,మార్చి 06 ప్రభాతవార్త: శ్రీరంగనాథ స్వామి ఆలయం వనపర్తి జిల్లా లోని శ్రీరంగాపురం మండల కేంద్రంలో కలదు. శ్రీరంగనాయక స్వామి దేవాలయం 18వ శతాబ్దంలో నిర్మించబడింది. ఈ ఆలయం శ్రీకృష్ణదేవరాయ గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ పరిధిలో ఉంది. దీనిని శ్రీకృష్ణదేవరావు నిర్వహిస్తున్నారు. మండలంలోని చుట్టుపక్క గ్రామాల్లో నివసిస్తున్న గ్రామస్తుల కోసం ఆలయ ప్రాంగణంలో చాలా వివాహాలు జరుగుతుంటాయి.దాదాపు సంవత్సరానికి 300వివాహాలు జరుగుతుంటాయి. ప్రతి వివాహానికి సగటున500మంది హాజరవుతారు. చాలా సినిమాలు, సీరియల్స్, షార్ట్ ఫిలిమ్స్ కూడా చిత్రీకరిస్తుంటారు. నవరాత్రుల సమయంలో పర్యాటకుల ప్రవాహం 9రోజులకు రోజుకు 20వేల కంటే ఎక్కువ అని చెప్పవచ్చు. ఆలయ అధికారం సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా ఒకనెల పాటు కోవై ఉత్సవాలు జరుపుతారు. ఈ కాలంలో పర్యాటకుల ప్రవాహం రోజుకు సగటున 5వేల కంటే ఎక్కువ, అదనంగా ఆలయ అధికారంమార్చిలో 15రోజుల పాటు రథోత్సవం జరుపుతారు. శ్రావణమాసం సమయంలో, పర్యాటకుల సందడి ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే పాఠశాలలు, కళాశాలలకు వేసవి, వీతాకాలం సెలవుల్లో పర్యాటలకులు ఆలయానికి ప్రవహించేది 2-3నెలల కాలానికి చాలా ఎక్కువ, వేసవి శీతాకాలం వృత్తి సెలవుల్లో సందర్శకులు ఈ గమ్యాన్ని సందర్శిస్తారు. ఇది తెలంగాణలో పురాతన దేవాలయాల్లో ఒక దేవాలయం. 1650-70 మధ్యకాలంలో రాజు రామేశ్వర్‌రావు వంశీయులు వనపర్తి సంస్థానం శ్రీరంగాపురంలోని రత్న పుష్కరిని సరస్సుకట్టపై ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇది తమిళనాడులోని శ్రీరంగ దేవాలయాన్ని పోలి ఉంది. ఒకసారి దక్షిణదేశ యాత్రకు వెళ్లిన రాజా బహిరి గోపాలరావు, శ్రీరంగ పట్టణాన్ని దర్శించి వైష్ణవమాతాన్ని స్వీకరించాడు. తీర్థయాత్రల నుండి తిరిగివచ్చిన తరువాత ఒకరోజు రాత్రి కళలో శ్రీరంగనాథస్వామి కనిపించి, తాను కానాయపల్లి గ్రామంలో వల్మీకమంలో ఉన్నానని తీసుకువచ్చి ప్రతిష్టించి ఆలయాన్ని నిర్మించి పూజలు చేయాలని చెప్పాడు. కలలో చెప్పి బట్టి వల్మీకములో శయనమూర్తి అయిన శ్రీరంగనాథుని విగ్రహం లభించింది. ఆ విగ్రహాన్ని కొరివిపాడు గ్రామానికి తీసుకువచ్చి ఆలయంలో నిర్మించి ప్రతిష్టించాడు. అప్పటి నుండి కొరివిపాడు గ్రామం శ్రీరంగాపురంగా పేరొందింది. ఆలయం చుట్టు రాజా రామేశ్వరరావు శ్రీరంగ సముద్రం అనే పెద్ద చెరువును త్రవ్వించారు. తరువార లక్ష్మీ తాయారు దేవలయాన్ని కూడా నిర్మించాడు. చిత్రభాను సంవత్సరం మార్గశిర మాసంలో రాజా రామేశ్వరరావు ధర్మపత్ని శంకరమ్మ ఐదం తస్థుల తూర్పు గోపురాన్ని నిర్మించింది. నేడు రథోత్సవం సందర్భంగా వేలాదిగా చుట్టుపక్కల గ్రామాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

జాతర సందర్భంగా రథోత్సవానికి సిద్ధమవుతున్న పెద్దతేరు

ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిపి

పాఠశాలు తనిఖీ చేస్తున్న ఎంపిపి రాజారెడ్డి

మల్దకల్,మార్చి 6 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ పరిధిలోని చెర్లగార్లపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సోమవారం ఎంపిపి రాజారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి ఉపాధ్యాయులు, విద్యార్థులు నాణ్యమైన విద్యనందించాలని ఆయన సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు కావాలని ఎంపిపిని కోరగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నదని విద్యార్థుల సంఖ్య పెంచితే అధికారులతో మాట్లాడి ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తానని తెలిపారు.విద్యార్థులకందించే మధ్యాహ్న భోజనం గురించి ఆడిగి తెలుసుకున్నారు.ఎండలు ఎక్కువగా ఉన్నందున పాఠశాలలో మంచినీటి సౌకర్యం అందుబాటులోఉంచాలని ఉపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో మండల వైస్‌ఎంపిపి పెద్దవీరన్న, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పద్మారెడ్డి, ఉపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

8న విద్యార్థులు, మహిళలకు ఆటల పోటీలు

మాట్లాడుతున్న అధ్యక్ష, కార్యదర్శులు

మక్తల్,మార్చి 6 ప్రభాతవార్త: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణ పేట జిల్లా టగ్‌ఆఫ్ వార్, షూటింగ్ బాల్, సైక్లింగ్, మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 8న మక్తల్ శ్రీసత్యసాయి మందిరంలో ఉదయం 9 గం.లకు మహిళలు, బాలికలకు తాడులాగు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని, మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను గౌరవించి ఘనంగా సన్మానం చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు తాన్‌సింగ్ రాజ్ పురోహిత్,బి. గోపాలంసోమవారం విలేఖరుల సమావేశంలో తెలి పారు. ఆసక్తిగల మహిళలు,బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని వారు తెలి పారు. పాఠశాలల,కళాశాలల ప్రధానో పాధ్యయులు,మహిళలను, బాలికలను ప్రోత్సహించాలని వారు విజ్ఞప్తి చేశారు. మిగతా వివరాలకు 7702713139ను సంప్రదించాలని వారు తెలిపారు.

ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టాలి

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న పీఆర్టీయు జిల్లా నాయకులు

పాన్‌గల్,మార్చి 06 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉపాధ్యాయుల అధ్యాపకుల బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని తెలంగాణ పీఆర్టీయు జిల్లా అధ్యక్షకార్యదర్శులు మహిపాల్‌రెడ్డి,రాయినిపల్లి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 13న జరిగే మహబూబ్‌నగర్ రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని వాఖాపూర్, కదిరెపాడు, చిక్కెపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి విద్యారంగ సమస్యలపై కొన్ని సంవత్సరాలుగా అవగాహన కలిగి ఉన్న కాటేపల్లి జనార్దన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. వారి వెంట ఉపాధ్యాయులు మధుసూధన్, రామచంద్రయ్య, సునీల్ కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

వనపర్తి టౌన్,మార్చి 06 ప్రభాతవార్త: చట్టాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి వద్ద సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజావాణికి వచ్చిన మహిళలకు న్యాయవాదులు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. గృహహింస, ఆస్తిలో హక్కు, వరకట్న నిషేదం, బాలికలపై అత్యాచారాల నివారణ కోసం పోక్సో తదితర చట్టాలు మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించ బడ్డాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. చట్టాల అవగాహనతోనే మహిళలు తమ సమస్యలను అధిగమిస్తారని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా మహిళలు, బాలికలకు ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉత్తరయ్య, కృష్ణయ్య, మహిళలు పాల్గొన్నారు.

సంప్రదాయ పద్ధతిలో హోలీ వేడుకలు జరుపుకోవాలి: ఎస్పై నాగన్న

పాన్‌గల్,మార్చి 06 ప్రభాతవార్త: హోలీ పండుగ వేడుకలను సంప్రదాయ పద్ధతిలో శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పై నాగన్న ఒక ప్రకటనలో తెలిపారు.నేడు జరిగేహోలీ పండుగల ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ఒకరిపై ఒకరు ఒత్తిడి లేకుండా సామరస్యంగా రంగులు జల్లుకోవాలని తెలిపారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా శాంతియుతంగా హోలీ పండుగను జరుపుకొని సహకరించాలని ఆయన కోరారు.

రైతులకు ఎకరాకు రూ.30లక్షలు ఇవ్వాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్‌రెడ్డి

వీపనగండ్ల,మార్చి 06 ప్రభాతవార్త: సింగోటం నుండి గోపల్‌దిన్నె రిజర్వాయర్ లింక్ కెనాల్‌కు సంబందించిన భూముల సర్వేలో వీపనగండ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో కలుపుకొని 450 మంది రైతులు తమ వ్యవసాయ భూములు కోల్పోతున్నారు. రిజర్వాయర్ లింకు కెనాల్ కు సంబందించిన భూసేకరణ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో గ్రామ సభపెట్టి రైతుల ఆమో దం మేరకు భూసేకరణ చేయాలని అదేవిధంగా మామిడి తోటలు పండిం చిన రైతులకు ఇంకా ఇతర తోటలు పండించిన రైతులు నష్టపోయేలా ఉంటే వారికి ఎకరాకు రూ.30లక్షలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులుడి.బాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.సాగు వ్యవసాయ భూములు, ఇతర భూములు ఉన్న ప్రతి రైతుకు ఎకరాకు రూ.30లక్షలు ఇవ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చూశారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

వెల్దండ, మార్చి 6 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని శంకర్‌కొండ తాండలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన గావించారు. ఈ సందర్భంగా పాఠశాల గదుల్లో ఉపాధ్యాయులైన విద్యార్థులు చక్కగా బోధించారు. ఎంఈఓగా సుష్మిత, ప్రధానోపాధ్యాయులుగా నిశాంత్, ఉపాధ్యాయులుగా నిచల్, అచల్, ఉమేశ్వరి, శ్రావణ్‌కుమార్‌లు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సేవ్యానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గ్రామ సర్పంచ్ కొమిటి పాల్గొని ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ చందుతో పాటు తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మృతదేహం వద్ద నివాకులర్పిస్తున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

వెల్దండ, మార్చి 06 ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్యావ వెంకట్‌రెడ్డి తల్లి ధ్యావ జంగమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. సోమవారం ఏఐసీసీ కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, రాష్ట్ర కార్యదర్శి శేఖర్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జయంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

ఎండిన ప్రత్తి కర్రలను (మోళ్లను) యంత్రాలతో భూమిలో కలియదున్నాలి

ప్రత్తి కర్రలను (మోళ్లను) పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి

లింగాల,మార్చి 06 ప్రభాతవార్త : రైతులు సాగు చేసిన ప్రత్తి పంటలు పూర్తి కావడంతో ప్రతి కర్రలు భూమిపై వదిలివేయకుండా యంత్రాలతో భూమిలో కలియదున్నాలని వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం లింగాల గ్రామ శివారులోని రైతులు సాగుచేసి వదిలివేసిన ప్రత్తి కర్రలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతులు ప్రత్తి పంట వానాకాలంలో 6500 ఎకరాల్లో సాగు చేశారని తెలిపారు. వానాకాలంలో వర్షాలు బాగా పడినప్పటికి తెగుళ్ల ఉధృతికి పంట దిగుబడి తగ్గిందని తెలిపారు. పంటలు కోతలు అయిపోయన తరువాత ప్రత్తి కర్రలు (మోళ్లను) పొలాల్లోనే వదిలివేయడం వల్ల ఎండలకు భూమిలో ఉండే తేమతో పాటు, పోషకాలు ఆవిరైపోయే అవకాశం ఉందన్నారు. గులాబీరంగు పురుగు గర్భస్థ దశలో కర్రల మీద ఉంటుందని వచ్చే ఏడాది సాగుచేసే పంటలకు సోకి పంటలను నష్టపరుస్తాయని తెలిపారు. రైతులు ముందస్తు జాగ్రత్తలతో ష్రడ్డారుతో, రోటవటర్‌తో గాని భూమిలో కలియదున్ని వచ్చే ఏడాదికి దుక్కులు తయారు చేసుకోవాలని సూచించారు.

వ్యవసాయ మోటర్ల చోరీ: కేసు నమోదు

పెబ్బేరు,మార్చి 06 ప్రభాతవార్త: పెబ్బేరు మండల పరిధిలోని భునాదిపురం, బూడిదపాడు,అయ్యవారిపల్లి గ్రామాల్లోవ్యవసాయ మోటార్ల చోరీ కేసు నమోదు చేసినట్లు సోమవారం ఎస్సై జగదీశ్ తెలిపారు. బునాదిపురం గ్రామానికి చెందిన రైతు వనం బీసన్న జూరాల కెనాల్ పై పంట పొలానికి నీరందించేందుకు వేసిన మోటర్ గతనెల 22వ తేదీన చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. అదే గ్రామంలో మరొక రైతుది కూడా మోటర్ పోయిందని, అయ్యవారిపల్లి, బూడిదపాడు గ్రామాలలో కూడా మోటర్లు చోరీ అయినట్లు రైతులు ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు.రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగదీశ్ రెడ్డి తెలిపారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణమహోత్సవం

- భక్తిపారవశ్యంతో పులకించిన పెద్దగోప్లాపూర్
- ఘనంగా శివాలయం 4వ వార్షికోత్సవం

దేవరకద్ర,మార్చి 06 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం పెద్దగోప్లాపూర్‌లో సోమవారం శివపార్వతుల కళ్యాణమహోత్సవాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయం 4వ వార్షికోత్సవం సందర్భంగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండువలా నిర్వహించారు.దేవస్థానం ముందు వేసిన పచ్చని పందిరిలో శాస్త్రోక్తంగా పూజారులు వినయ్ కుమార్, అజయ్ అద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానంలోని దేవతామూర్తులను తీసుకవచ్చిమండపంలో కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు.ఈ సందర్భంగా పురోహితుల వేద మంత్రాల మద్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులు అమ్మవారి మంగళసూత్రధారణను తిలకించి భక్తితో తన్మయం చెందారు.దీంతో పెద్దగోప్లాపూర్ భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. భక్తుల హరినామస్మరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది.అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతులకు తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ కూడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.హోమం,రుద్రాభిషేకం పూజలను నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈసందర్భంగా రకరకాల పూలతో,పట్టువస్త్రాలతో స్వామి దంపతులను అలంకరించారు.కళ్యాణమహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి గ్రామస్థులు శివాలయం వద్దకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

కల్యాణమండపానికి దేవతామూర్తులను తీసుకవస్తున్న గ్రామస్థులు

కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

10వ తరగతి విద్యార్థులను ప్రేరణ తరగతులు

వీపనగండ్ల,మార్చి 6 ప్రభాతవార్త: వీపనగండ్ల మండలంలోని తూకుంట కాంప్లెక్స్‌లో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతుల కార్యక్రమాన్ని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సందర్శించడం జరిగింది. మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని చదివినప్పుడే మంచి ఫలితాలు సాధించగలరని సూచించారు. అదేవిధంగా ప్రేరణ తరగతులు విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని తెలిపారు. ప్రేరణ తరగతులు నిపుణులు సూచించిన సలహాలు, సూచనలు పాటిస్తూ అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. అన్ని సబ్జెక్టుల్లో చిన్న చిన్న మెళకువలు పాటిస్తే ఉత్తీర్ణత సాధించడం సులభం అని తెలిపారు. అదే విధంగా ఎక్కువ మొత్తంలో విద్యార్థులు 10వ తరగతిబోర్డు పరీక్షలలో 10 జీపీఏ సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలోకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్, సీఆర్పీ నాగరాజు, ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసులు,సబ్జెక్టు నిపుణులు చంద్రశేఖర్,శ్రీనివాసమూర్తి,శ్రీధర్, సాలేహ,భానుచందర్,కాంప్లెక్స్ పరిధిలోని10వతరగతివిద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్

పోలీసు కళాబృందంచే అవగాహన కార్యక్రమం

మక్తల్,మార్చి 06 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మరికల్ టౌన్‌లోని సంత బజార్‌లో పోలీస్ కళాబృందం వారు మరికల్ ఎస్సై అశోక్‌బాబు ఆధ్వర్యంలో ప్రజలకు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతివారం జరిగే ఈ సంతలో రద్దీగా ఉండడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున కొనుగోలు విక్రయాలు చేసే సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సంగ బజార్లో రద్దీ ఉండడం వల్ల జేబుదొంగలు, సెల్‌ఫోన్ల దొంగతనాలు, ఆడవాళ్ల బంగారు వస్తువులు, పర్సులు మొదలైన వాటిపై జాగ్రత్తగా ఉండి ఎవరిపైనైనా అనుమానం ఉంటే వెంటనే అపోలీసు వారికి తెలపాలన్నారు. అలాగే ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలు చూపి మోసపూరత ఆశలకు గురికావద్దని, తక్కువ ధరకే వస్తువులు దొరుతుకున్నాయని ఆన్‌లైన్‌లో తీసుకోరాదని,లోన్‌ఆప్స్ వల్ల ముప్పు ఉంటుందని, ఆన్‌లైన్ లోన్ యాప్స్ ద్వారా రుణాలు తీసుకోరాదని ప్రజలకు తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే టోల్‌ఫ్రీ నంబర్ 1930కి కంప్లెంట్ చేయాలని లేదా డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌లోని పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కళాబృందం వారు అవగాహనకల్పించారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్‌బాబు, కానిస్టేబుళ్లు సురెందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్యనాయక్, ప్రజలు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మొక్కలను సంరక్షించుకోవాలి: ఎంపీడీఓ

వన నర్సరీలను పరిశీలిస్తున్న దృశ్యం

వెల్దండ, మార్చి 06 ప్రభాతవార్త: నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సంరక్షించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. వెల్దండ మండల పరిధిలోని కొట్ర, తిమ్మినోనిపల్లి, కంటోనిపల్లి గ్రామపంచాయతీలను సందర్శించి రికార్డులను పరిశీలించడంతో పాటు గ్రామాల్లోని వన నర్సరీలతో పాటు చెత్త సేకరణ షెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో నమోదు చేస్తున్న రికార్డులను పకడ్బందిగా నమోదు చేయాలని, నూటికి నూరు శాతం పన్నులను వసూలు చేయాలని గ్రామాలభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్‌జీ, పంచాయతీ కార్యదర్శి బాల స్వామి, సత్యనారాయణతో పాటు చెన్నయ్య తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న శ్రీఅలివేలుమంగతాయారు బ్రహ్మోత్సవాలు

- మన్యంకొండలో వైభవంగా ధ్వజారోహణం,దేవతాహ్వానం పూజలు
- గజవాహనంపై ఊరేగిన అమ్మవారు
- నేడు తిరుకల్యాణ మహోత్సవం, విమానరథోత్సవం

దేవరకద్ర,మార్చి 6 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ అలివేలు మంగతాయారు దేవస్తానంలో సోమవారం ధ్వజా రోహణం, దేవతాహ్వానంపూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. 5న అమ్మవారి బ్రహ్మోత్స వాలు ప్రారంభమ య్యాయి. అమ్మవారి బ్రహ్మో త్స వాలలో భాగంగా ఈపూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయరీతిలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమా లుకన్నులపండువలా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం ముందు న్న ధ్వజస్థంభం వద్ద వివిద పూజలు నిర్వ హించారు. అనంతరం ధ్వజా రోహణం పూజా కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన కుమార్,అర్చకుల అధ్వర్యంలో నిర్వహిం చారు. అలాగే అమ్మవారికి ప్రత్యేకఅభిషేకాలు,అర్చనలుతదితర పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమం త్రాల మధ్య ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

ధ్వజారోహణం పూజ, గజవాహన సేవ నిర్వహిస్తున్న అర్చకులు

గజవాహనంపై ఊరేగిన అమ్మవారు: మన్యంకొండ శ్రీ అలివేలుమంగతా యారు దేవస్థానంలో ఆదివారం రాత్రి అమ్మవారి గజవాహనసేవ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజవాహనంపై అమ్మ వారిని ఊరేగించారు. ఉత్స వాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని సాంప్ర దాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న కళ్యాణమండపం వరకుఅమ్మవారి గజవా హనసే వనునిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,సన్నాయి వాయా ద్యాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో అమ్మవారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులక రించిపోయారు. ఈ సందర్భంగాఅమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం అమ్మవారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ కూడ వివిద పూజలను నిర్వహిం చారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

అలంకరణలో దర్శనమిచ్చిన అలివేలుమంగతాయారు: మన్యంకొండలో గజవాహనసేవ సందర్భంగా అమ్మవారు గజవాహనంపై ఊరేగుతూ అలం కరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభం ణాలతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్ కుమార్,అళహరి రామకృష్ణ,ఈఒ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మాయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యా నందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొ న్నారు. ఉత్స వాల సందర్భంగా అమ్మవారి దేవస్థానాన్ని రంగురంగుల విధ్యుత్ బల్బులతో ముస్తాబు చేశారు.

తిరుకల్యాణమహోత్స వం,విమానరథోత్స వానికి ఏర్పాట్లు పూర్తి: మన్యం కొండ శ్రీఅలివేలుమంగతాయారు బ్రహ్మోత్స వాలలోని ప్రధానఘట్టమైన తిరుకల్యాణమహోత్స వం,విమానరథోత్స వానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. దేవస్తానంలో మంగళవారం హోలి పండుగ రోజు జరిగే ఈ పవిత్ర కార్యక్ర మాలకు జిల్లానుండేగాక వివిధ ప్రాంతాలనుండి భక్తులు మన్యంకొండకు భక్తులు అధికసంఖ్యలో తరలివస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం ముం దున్న కళ్యాణమండపంలో అమ్మవారి తిరుకళ్యాణ మహోత్స వాన్ని కన్నుల పండువలా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పిస్తారు. అలాగే అదే రోజు రాత్రికి అమ్మవారి గరుధవాహనసేవ, విమానతథోత్స వాన్ని నిర్వహి స్తారు. దేవస్థానం ముందు ఈ రథోత్స వాన్ని ఘనంగా నిర్వహిస్తారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి తక్షణమే పెండింగ్ జీతాలు చెల్లించాలి

గండీడ్,మార్చి 6 ప్రభాతవార్త: గండీడ్, మహ్మదాబాద్ మండలాలకు సంబం ధించి గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ మండల ఎంపిఒకు మల్టీ పర్పస్ వర్కర్స్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా మల్టీపర్పస్ వర్కర్స్ మాట్లాడుతూ గత నాలుగైదు నెలలుగా అనేక గ్రామ పంచాయతీలలో జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, చాలీచాలని వేతనాలతో రూ.8500తో కాలం గడుపుతున్న గ్రామ పంచా యతీ సిబ్బందిని ఇబ్బంది పెడుతూ జీతాలు పెండింగ్‌లో ఉండడం వల్ల అప్పులు చేసి సంసారాలు గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం తక్షణమే గ్రామ పంచాయతీలకు గ్రాంట్స్ విడుదల చేసి బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని అధికారులకు తెలిపారు.జీతాలు రాకపోవడంతో సోమవారం ఉమ్మడి గండీడ్ మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు 22 గ్రామ పంచా యతీ ట్రాక్టర్లను ఎంపిడిఒ కార్యాలయం దగ్గరికి తీసుకువచ్చి ఆందోళన నిర్వ హించారు.జీతాలు ఇవ్వని అధికారులు,ప్రజా ప్రతినిధులు పనులు చేయాలని ఒత్తిడిచేసే అధికారం ఎవరిచ్చారని వారు ప్రశ్నించారు. తక్షణమే వివిధ గ్రామాలలో, మండలాల్లో బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని లేని ఎడల జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు.

పూట గడవడం కష్టంగా ఉంది: అనంతయ్య మల్టీపర్పస్ వర్కర్ గాదిర్యాల్

గత మూడు, నాలుగు నెలల నుండి కుటుంబం గడవడం భారంగా మారింది. రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామంలో పనిచేసే వెళ్తున్నాం. ఏం తిని బతకాలి మా బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక కుటుంబ పోషణ భారం అవుతుంది. వెంటనే మా జీతాలు చెల్లించే విధంగా చొరవ తీసుకోవాలి. మా గోడును పట్టించుకోవాలి

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి, మార్చి6 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామా నికి చెందిన తాడెం చిన్న బాలయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ఉప్పల ట్రస్ట్ సభ్యులు సోమవారం పరామర్శించి ట్రస్ట్ చైర్మన్ ఉప్ప ల వెంకటేష్ సమకూర్చిన రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృ తుడికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఉప్పల ట్రస్ట్ సభ్యులు తెలి పారు. కార్యక్రమంలో సభ్యులు నార్లకంటి రాజు, వడ్డెమాన్ శివ, జగన్, బాలస్వామి,రవి, కిష్టయ్య, జానకి, అప్రఫ్, శ్రీను, గ్రామస్తులు ఉన్నారు.

పేదల జీవితాల్లో కంటి వెలుగు

కల్వకుర్తి, మార్చి6 ప్రభాతవార్త: కంటి వెలుగుతో పేదల జీవితాల్లో వెలుగు లు నిండుతున్నాయని ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ అన్నారు. కల్వ కుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ కల్పన కృష్ణయ్య, వైద్య సిబ్బందితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబి రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగులో పరీక్షలు నిర్వహిం చుకున్న వారికి అవసరమైన వారికి ఉచితంగా అద్దాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీటీసీ శంకర్‌నాయక్, ఉప సర్పంచ్ ఖాజా, వైద్యాధికారులు, గ్రామ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

రాఘవులు కుటుంబానికి అండగా ఉంటా...

కల్వకుర్తి, మార్చి6 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణ ముదిరాజ్ మాజీ అధ్య క్షులు రాఘవులు అకాల అనారోగ్య రీత్య గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కి।శే।। కిష్టారెడ్డి అప్త మిత్రులు రాఘవులు కుటుం బ సభ్యులను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం సోమవారం పరామర్శించి ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ తరుపున రూ.10వేల ఆర్థిక సహా యాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, పాండుయాదవ్, సూరి, సాయి, భీముడు, శేఖర్, శ్రీను తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

వెల్దండ, మార్చి6 ప్రభాతవార్త: పేదల సంక్షేమమే ధ్యేయంగా ఉప్పల చారి టబుల్ ట్రస్ట్ నిరంతరం పనిచేస్తోందని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ తనయుడు డాక్టర్ ఉప్పల అచల్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో సోమ వారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. డాక్టర్ ఉప్పల అచల్ ద్వారా కామినేని ఆసుపత్రి వైద్యులచే గ్రామంలో 265 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో కలిసి ఉప్పల అచల్‌లు ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలన్నదే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట శారదమ్మ, వెల్దండ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, శృతిలయ కల్చర్ చైర్మన్ చిత్తరంజన్,పస్పులరాఘవేందర్, దొంతు శ్రీను, బుచ్చిబాబు, విజేష్‌నాయక్, శేఖర్,శంకర్‌నాయక్,సుధాకర్, మహేష్, తిరుపతినాయక్ ఉన్నారు.

8న నిర్వహించే ధర్నాను విజయవంతం చేద్దాం

వెల్దండ, మార్చి 6 ప్రభాతవార్త: ఈ నెల 8న కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధరల పెంపుపై వ్యతిరేకిస్తూ చేపట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతి లాల్‌నాయక్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల సామాన్య ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, దేశ సంపదలను మోడీ ధనవంతులకు దోచి పెడుతున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గ కేంద్రంలో చేపట్టే ధర్నా కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణలు హాజరవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలుఅధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

తెల్కపల్లి,మార్చి 6 ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత నాగం కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అని సర్పంచ్ సి. వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముక్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ మర్రిజనార్ధన్‌రెడ్డి సహకారంతో గ్రామాలకు సంక్షేమ పథకాలుఅందుతూ గ్రామాలలో మౌలిక వసతుల కొరత తీరుతున్నదని అన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మర్రి జనా ర్ధన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న నిధులతో ఎంజెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్నో రకాల వసతులు అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేశారని అన్నారు.వారి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుం టామని తెలిపారు. ఎమ్మెల్యే చేస్తున్న మేలును ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని సూచించారు.సర్పంచ్ సి. వెంకట్‌రెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల కృష్ణయ్య, పార్టీమండల అధికార ప్రతినిధి ఎ.పర్వ తాలు,క్లస్టర్‌ఇంచార్జి ఆర్.కృష్ణయ్య,సోషల్ మీడియా సభ్యులు రామ కృష్ణ,భరణి,బాలకృష్ణభూషమ్మ,రైతుబంధు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేట్ మాయలో పడి మీ పిల్లలను బలి ఇవ్వకండి

పాన్‌గల్,మార్చి 6 ప్రభాతవార్త: కార్పోరేట్ విద్యావ్యవస్థలో వారు చెప్పే మాయమాటలు నమ్మి చిన్నారులను అందులో చదువులకై పంపి వారి జీవి తాలను చిద్రం చేయకండి అని ట్రస్మా జిల్లా అధికార ప్రతినిధి పత్తికొండ కరు ణాకర్ రెడ్డి అన్నారు. పాన్‌గల్ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తమ కోరికలను వారిపై రుద్ది చిన్నారులను కార్పోరేట్ సంస్థలో చేర్పించి వారి జీవితాలను నాశనం చేస్తున్నారని అన్నారు. తమ పిల్లవాడు అందరికంటే గొప్పగా చదవాలని తమ ఆస్తులను సైతం అమ్మి హైదరాబాద్ నగరంలోని పేరు మోసిన కార్పోరేట్ సంస్థలలో లక్షల కొద్ది ఫీజులు చెల్లించి వారినిఒత్తిడికి గురిచేసి మానసికంగాహింసించి ఆత్మహత్య చేసుకునే విధంగా మానసిక క్షోభకు గురి చేస్తున్నారని దీనికి కార్పోరేట్ సంస్థలు, తల్లిదండ్రులూ కూడా బాధ్యతలు వహించాలని ఆయన తెలిపారు.పిల్లలు ఏంచదవాలో మీ రు నిర్ణయంతీసుకోవడం కాదనివారికి దేనిలో ప్రావీణ్యం ఉందో తెలుసు కొని వాటిలోశిక్షణ ఇప్పిస్తేఉన్నతపౌరులుగా సమాజంలో నిలబడతారని అన్నారు.

యాక్షన్ ప్లాన్ ప్రకారం విద్యాబోధన చేయాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,మార్చి 6 ప్రభాతవార్త: జిల్లాలో పర్యటించి తీలేరు, మరికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, నారా యణపేట పట్టణంలో బిసి కాలనీ పాఠశాలల్లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తనిఖీ చేశారు. మన ఊరు మనబడి కింద జరుగుతున్న పనులు, డైనింగ్ హాల్ పనులను, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను పరిశీలించారు. మరికల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో నినాదాలు లింగ వివక్షత అనే అంశంపై జరుగుతున్న క్లాసుపై విద్యార్థులతో ముచ్చ టించారు. విద్యార్థుల విద్యా నైపుణ్యాలను పరీక్షించారు. చదువు ఒక్కటే ముఖ్యం కాదని వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుని ధైర్యంగా నిలవాలన్నా రు. పాఠశాలలో విద్యాబోధన చాలా బాగుందని, పదవ తరగతి విద్యా ర్థులకు యాక్షన్ ప్లాన్ ప్రకారం బోధన చేస్తుండడం, విద్యార్థుల చురుకు దనం చూసి తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా సాగుతున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులు అందిస్తున్న బోధన, ప్రత్యేక నైపుణ్యాలపై సైతం ఆరాతీశారు. పదవ తరగతి యాక్ష న్ ప్లాన్‌ను పరిశీలించారు. మెను ప్రకారం భోజనం అందుతుందా లేదని అని ప్రశ్నించారు.పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం సమయంలో అల్పాహారాన్ని అందించాలని సూచించారు. పాఠశాల వంటగది, మరు గుదొడ్లు, తరగతి గదులు,అందులోని సౌకర్యాలనుపరిశీలించారు. విద్యార్థుల తరగతి నైపుణ్యాలను పరీక్షించారు.అనంతరం నారా యణ పేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో హెడ్‌మాస్టర్లు, డీఈలు, ఎంఈ ఓలతో మన ఊరు మనబడి కార్యక్రమంపై సమీక్షించారు. మన ఊరు మనబడి కింద నిధులకు ఎలాంటి లోటు లేదని పనులు త్వరగా పూరి చేసి ఎఫ్‌టిఓలు అప్‌లోడ్ చేస్తే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేయాలని హెడ్మాస్టర్లను ఆదేశించారు. ఆమె వెంట కలెక్టర్ కోయశ్రీహర్ష, అదనపు

పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న దృశ్యం

కలెక్టర్ మయాంక్ మిత్తల్, డీఈఓ లియాఖత్ అలీ,శ్రీనివాస్, విద్యా సాగర్ తదితరులున్నారు.అనంతరం తీలేరు ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు విద్యాశాఖలో తొలిమెట్టు కార్యక్రమానికి శ్రీకాం చుట్టినట్లు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేవసేన అన్నారు. తిలేరులోని ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా తరగతి గదుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా కృషిచేసి తొలిమెట్టుతో మరింత మెరుగు పడాలని సూచించారు. విద్యార్థి విషయ పరిజ్ఞానం, సామర్థ్యాల మెరుగుదల, చక్కటి నైపుణ్యాలు అలవర్చుకోవడానికి తొలిమెట్టు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల ద్వారా బోర్డుపై వ్రాయించి వారి ద్వారా చదివించారు. తరగతి గదిలో వేసిన పెయింట్ ఫ్లోరింగ్ స్విచ్ బోర్డ్స్ బోర్డులపై పడడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న మూత్ర శాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి 2వ విడత శిక్షణ పూర్తి

- వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

వనపర్తి ప్రతినిధి,మార్చి6 ప్రభాతవార్త: ఈనెల 13న జరిగే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబందించిన ఎన్నికల సిబ్బందికి రెండవ విడత శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అన్నారు. ఐడీఓసీ సమావేశ మందిరంలో సోమవారం మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించిన మాస్టర్ ట్రైనర్లు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఏడు పోలింగ్ కేంద్రాల్లో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో 1335మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ శిక్షణలో బ్యాలెట్ బాక్స్‌ల వినియోగంపై వారికి ప్రదర్శనతో అవగాహన కల్పించారు. ఈ కార్య

బ్యాలెట్ బాక్స్‌లపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

క్రమంలోఅధికారులు మధుకర్, రవీంద్రబాబు,రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం : జిల్లా అదనపు కలెక్టర్

వనపర్తి ప్రతినిధి,మార్చి 6 ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారకోసమే ప్రతి సోమ వారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అన్నారు. సోమవారం ఐడీఓసీ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 40దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను అక్కడిక్కడకే సంబందిత శాఖలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, వివిధ శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ముందరి తండాలో గుండెపోటుతో పారిశుద్ధ్య కార్మికుడి మృతి

- అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన ఎంపీపీ మేఘారెడ్డి

పెద్దమందడి,మార్చి 6ప్రభాతవార్త: మండల పరిధిలోని ముందరితాండా గ్రామపంచాయితీలో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న మేఘావత్ ఠాగూర్ నాయక్ శనివారం రాత్రి గుండెపోటుకు గురై మృతి చెందాడు. పేదరికంలో రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న ఠాగూర్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని స్థానిక సర్పంచ్ జయంతి శంకర్ నాయక్ ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మేఘారెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం పంపి మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. అలాగే బంజారాసేనా యువకులు రూ.2వేల ఆర్థిక సహాయన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మేఘారెడ్డి గోపాల్ నాయక్ ఫోన్‌ద్వారా ఠాగూర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని ఇచ్చారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. తాండావాసులు గోపాల్ నాయక్, రమేష్ నాయక్, శంకర్ నాయక్,చిన్నానాయక్, సకృనాయక్ తదితరులు ఠాగూర్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ముందరి తండా గ్రామస్తులు

కొత్తకోట సీఐపై ఢిల్లీలో ఫిర్యాదు చేసిన రాచాల..

వనపర్తి ప్రతినిధి,మార్చి 06 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మనిగిళ్ల కు చెందిన శివకుమార్ ను వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా బందించి విచక్షణా రహితంగా కొట్టిన కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ జాతీయ బీసీ కమీషన్ ను కోరారు. సోమవారం ఢిల్లీలోని జాతీయ బీసీ కమీషన్ కార్యాలయంలో చైర్మెన్ హన్స్‌రాం గంగారాం ని కలిసి బాదితుడు శివతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని అధికారులు రాజ్యాంగబద్దంగా వ్యవహరించకుండా నాయకుల మెప్పుకోసం ప్రజల హక్కులను కాలరాస్తూ ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారని అన్నారు. బాదితుడు శివ యాదవ్ ఫిబ్రవరి 22న పొలంలో ఉండగా కానిస్టేబుల్ శివ యాదవ్ కు ఫోన్ చేసి తీసుకెళ్లారని పెద్దమందడి మండలంలో మనిగిళ్ల గ్రామం ఉందని, పెద్దమందడి పరిధిదాటి వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్‌లో అక్ర మంగా నిర్బందించి ధర్డ్ డిగ్రీ ప్రయోగించాలని అన్నారు. జిల్లా ఎస్పీ, డీజీపీ కి ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో జాతీయ బీసీ కమీషన్ ను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు.బీసీ కమీషన్‌లో సీఐపైఫిర్యాదు చేసిన నెంబర్ డీవై నెంబర్-ఎన్‌సీబీసీ/131/ సీఆర్ నమోదైందని తెలిపారు. సీఐ ని సస్పెండ్ చేయాలని బాదితుడు శివయాదవ్ కోరారు. ఫిర్యాదుతొ పాటు రిమాండ్ రిపోర్టు, దినపత్రికల క్లిప్పింగ్ జతపరిచామని, పోలీసు కేసులకు భయపడే ప్రసక్తేలేదని రాచాల తెలిపారు.

ఢిల్లీలో జాతీయ బీసీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్న రాచాల యుగంధర్ గౌడ్

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

వనపర్తి ప్రతినిధి,మార్చి 6 ప్రభాతవార్త: వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాగవరం పాఠశాలలో సోమవారం స్వ యం పరిపాలన దినోత్సవాన్ని విద్యా ర్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యా ర్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు విధులు నిర్వహించడం వల్ల గురువుల బాధ్య తలను తెలుసుకొని విద్యార్థులు నడుచుకుంటారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. న్యాయనిర్ణేతలుగా పి.కృష్ణవేణి, శ్రీలత, ఇందిరమ్మ బాధ్యతలు నిర్వహించగా పద్మ ప్రియ బహుమతి ప్రధానోత్సవం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గా కె.లిచిత శ్రీ, డీఈఓ సీహెచ్ గాయిత్రి, ఎంఈఓ శివపార్వతులు బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగాల,మార్చి 6 ప్రభాతవార్త : మండలంలోని ఆయా గ్రామాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శాయిన్‌పేట యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణేష్‌కుమార్, ఉపాధ్యాయులు చందునాయక్, నాగేశ్వరిబాయి, రవినాయక్ పాల్గొన్నారు.

మగ్ధుంపూర్‌లో: మండల పరిధిలోని మగ్ధుంపూర్ గ్రామంలో పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం